పిల్లల సమయ వినియోగం:

నేటి సమాజంలో, పిల్లలు మరియు యువత పెరుగుతున్న సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే అభివృద్ధి చెందగలరు. అలా కాకుండా, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగించడం వల్ల సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. అంతేకాకుండా, చిన్నపిల్లలు మరియు యువత ఈ సోషల్ మీడియాకు బానిసలై ఇతర చెడు అలవాట్లకు ఆకర్షితులై చదువులకు కూడా దూరమవుతున్నారు. ఇది సహజంగానే నేడు సమాజంలో మనం చూస్తున్నాము. దీనికి తోడు, చుట్టూ ఉన్న పరిసరాలు సరిగా లేకపోవడం వాటి ప్రభావం వల్ల వారు సంఘవిద్రోహ కార్యక్రమాలకు కూడా ఆకర్షితులై వారి బాల్యాన్ని, జీవితాన్ని కోల్పోతున్నారు. అలా కాకుండా, ఎవరి వయస్సును బట్టి వారు ఖాళీ సమయంలో కుటుంబ సభ్యులకు సహకరించడం, కెరీర్ పైన దృష్టి పెట్టి కొత్త కొత్త విషయాలు నేర్చుకోవడం, లేదా ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్లడం చేయాలి.

తల్లిదండ్రుల పాత్ర:

ఏ వ్యక్తికైనా తొలి గురువుల తల్లిదండ్రులే పిల్లల అలనాపాలనలోనే వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుంది. తల్లిదండ్రుల పిల్లలను ప్రేమతో మంచి చెడులను నేర్పుతూ పెంచాలి. పెద్దలపట్ల గౌరవం ప్రేమ సహకారాలు సానుభూతిని దయా కరుణ వంటి గుణాలతో తల్లిదండ్రులు పెంచాలి మంచి పనులు చేస్తే మెచ్చుకోవడం చెడు పనులు చేస్తే దండించడం చేయాలి. పిల్లలకు తల్లిదండ్రుల కష్టం యొక్క విలువను, డబ్బు

యొక్క విలువలు తెలిసేలా పెంచాలి అప్పుడే వాళ్ళు బాధ్యతగా చదువుకుంటారు మరియు తల్లిదండ్రులకు సహాయం చేస్తూ పెరుగుతారు అలాకాకుండా పిల్లలను అతి ప్రేమగా చూస్తూ ఉంటారు కొందరు తల్లిదండ్రులు తాము పడిన కష్టాలను తమ పిల్లలు పడకూడదని చెప్పి అతి గారాబం చేసి అతిగా సౌకర్యాలు ఇచ్చి పిల్లల మతిని చెడగొడతారు. కష్టించి పనిచేయునదే సుఖపడే అర్హత రాదు ప్రేమకి గారాభానికి వ్యత్యాసం తెలుసుకోవాలి మోతాదు మించిన ప్రేమ ప్రమాదానికి దారి తీయను. విద్యార్థి దశలోనే ప్రాథమిక విద్య ఉండాలి బలమైన బాల్యపు పునాదులే ఉజ్వల భవిష్యత్తు నిచ్చెను. తద్వారా వారు మానవ జీవితం యొక్క ప్రాముఖ్యత, మానవత్వపు విలువలను తెలుసుకోగలరు.

తల్లిదండ్రులు పిల్లల ఖాళీ సమయంలో ఈ కింది విషయాలను వారికి నేర్పవలెను.

బాల్యంలో పిల్లలకు నీతి కథలు ద్వారా విద్యను బోధించాలి ఆడుతూ పాడుతూ చదువుకునే పిల్లలకు వాళ్లను తీసుకువెళ్లి ఆనందపరిచి చిన్నచిన్న నైతిక కధలతో అలరించాలి. మన గురువుగారి చిన్నతనం చూస్తే పురాణ గాధలతో ముందుకు సాగింది.

ఖాళీ సమయంలో పిల్లలను సాయిబాబా గుడికి తీసుకెళ్లాలి. సాయిబాబా కార్యక్రమాలు, సాయి కోటి యజ్ఞాలు, స్థూప వార్షికోత్సవాలు, మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలకు, వీలైనప్పుడు తీసుకెళ్లాలి.

వారి వయస్సును బట్టి, ప్రతిరోజు శ్రీ సాయి నామాన్ని చెప్పించడం, కొన్ని శ్రీ సాయి నామాలు రాయించడం చేయాలి. గురువుగారి సత్సంగాలకు తీసుకువెళ్లడం, సాయిబాబా జీవిత చరిత్రలోని కథలను పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి.

గురువుగారు పెట్టే సాంస్కృతిక కార్యక్రమాలకు తీసుకెళ్లాలి. ఇలాంటివి చిన్నతనం నుంచి చేయించడం వలన, వారు కూడా ఆధ్యాత్మికంగా ముందుకు వెళతారు. ఈ కార్యక్రమాల ప్రభావం వలన, వారు జీవితంలో మంచి మార్గంలో నడవగలరు.

ఇలా చేయడం వలన పిల్లలలో మంచి గుణాలు అభివృద్ధి చెంది తల్లిదండ్రు లను కుటుంబ సభ్యులను పెద్దవాళ్ళను గౌరవించడం కష్టపడి చదువుకోవడం ఇతరులకు సాయం చేయడం సౌమ్యంగా ఉండడం చిన్నప్పటినుంచి ఆధ్యాత్మికంలో ముందుకు వెళ్లడం ద్వారా మంచి గుణాలు ఏర్పడతాయి తద్వారా భౌతిక జీవితంలో సుఖసంతోషాలను ఆధ్యాత్మికంలో ఎదుగుదల ఉంటాయి.

పిల్లల ప్రవర్తన:

1.తల్లిదండ్రుల కంటే పిల్లల మేలు కోరుకునే వారు ఈ ప్రపంచంలో ఎవరు ఉండరు కనుక ప్రతి చిన్న విషయము తల్లితండ్రులకు చెప్పవలెను.

2.తల్లిదండ్రుల వద్ద ఏ విషయము దాచరాదు. ఏ కష్టమైనా వస్తే మొదట తల్లికి చెప్పవలెను తల్లి వల్ల కాకపోతే తండ్రి కి చెప్పవలెను ఒకవేళ తల్లిదండ్రులు ఇద్దరి వల్ల కూడా సాధ్యపడకపోతే

అప్పుడు గురువు దగ్గరికి ఆ తర్వాత దైవం వద్దకు వెళ్ళవలెను.

3.ఈ వయసులో మన తల్లిదండ్రులు అన్ని విషయములలో తప్పు పట్టే వారిగా కనిపిస్తుంటారు స్నేహితులు బంధువులు మనకు మంచి వారిగా కనిపిస్తారు కానీ అది నిజము కాదు తల్లిదండ్రులు మన మేలుకోరు వారు కావున మంచి చెడులను గమనిస్తుంటారు బంధుమిత్రులకు మన మంచి చెడులతో పనిలేదు కావున వారు ఎప్పుడూ మంచిగానే కనిపిస్తారు కాబట్టి తల్లిదండ్రులను సరైన విధముగా అర్థం చేసుకొని ప్రవర్తించవలెను.

4.తల్లిదండ్రులు చెప్పిన విషయాలలోని మంచిని తీసుకోండి ఎ తల్లిదండ్రులు తమ పిల్లలు చెడిపోవాలని బాధపడాలని కోరుకోరు.

5.చదువుకునే చిన్న పిల్లలు తాము చేసే పనిని లేక చదువును భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో పూర్తి చేయాలి. మనసును వేరే విషయాల మీదకు పోనివ్వకుండా ఒక తపస్సులో వాటిని నేర్చుకోవాలి దాని మీదే వారి భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని తెలుసుకుని గురువులు చెప్పినది లేక తల్లిదండ్రులు చెప్పిన విషయాలను జాగ్రత్తగా గుర్తు పెట్టుకుని ఆచరించాలి.

6.చదువుకునేటప్పుడు ఏమైనా అర్థం కాకపోయినా సందేహాలు ఉన్నా అప్పటికప్పుడే టీచర్స్ ని అడిగి తెలుసుకునవలెను. ప్రతిరోజు ఒక దినచర్యను పెట్టుకుని క్రమశిక్షణతో ఆ దినచర్యని

పాటించాలి సూర్యోదయం కంటే ముందే నిద్ర లేవడం మంచిది

7.తల్లిదండ్రులను గురువులను తమకంటే వయసులో పెద్దవారిని గౌరవించవలెను దురుసు స్వభావము ఉండరాదు తమకంటే చిన్నవాళ్ళను ప్రేమతో చూడవలెను.

8.చిన్నపిల్లలు తమతో కలిసి చదువుకునే తోటి విద్యార్థులతోటి స్నేహితుల తోటి సౌమ్యంగా, సహాయ గుణంతో సంతోషంగా ఉండాలి.

కర్మ సిద్ధాంతం:

కర్మ అనగా మన జీవితంలోని జీవన విధానంలో మన ప్రవర్తన మన ప్రవర్తన ద్వారా చేయ పనులకు కర్మ అని అర్థము మనము అలాంటి మంచి పనులు చేసినచో మంచి ఫలితము లేక చెడు పనులు చేసిన చెడు ఫలితము తిరిగి మనకు వచ్చును అను సిద్ధాంతమే కర్మ సిద్ధాంతము

(1)
.మన భారతదేశంలో అనేకమంది
గురువులు, పూర్వీకులు విశ్వసించారు. భారతదేశం కర్మ సిద్ధాంతాన్ని విశ్వసించే ప్రదేశం కాబట్టి, దీన్ని కర్మభూమి అని పిలుస్తారు. మనిషి జీవితంలో చేసే పనులు, తప్పులు, పొరపాట్ల ఫలితాన్ని ఈ జన్మలోనైనా, మరుజన్మలోనైనా అనుభవించక తప్పదు. మనం ఇతరులకు మంచి చేస్తే పుణ్యఫలితాన్ని పొందుతాం, దాని ద్వారా సుఖసంతోషాలు లభిస్తాయి. అలాగే, ఇతరులకు చెడు చేస్తే పాపఫలితం లభిస్తుంది, దాని ద్వారా జీవితంలో కష్టాలు, బాధలు అనుభవించాల్సి వస్తుంది. మనం చేసే పనులను బట్టి వాటి ఫలితాలను

అనుభవించాల్సి ఉంటుంది ఇదే కర్మసిద్ధాంతం. నేడు పెరుగుతున్న ఆధునికత వలన పిల్లలు, యువతరం ఈ రోజు ఆనందంగా ఉన్నామా లేదా అని మాత్రమే చూసుకుంటున్నారు. కొంతమంది ఎదుటివారు కష్టపడి పనిచేసిన ఫలితాన్ని తాము అనుభవిస్తూ ఆనందంగా ఉండాలి అనుకుంటున్నారు. కానీ, ఆ ఎదుటి మనిషి కష్టించి పనిచేసిన ఫలితాన్ని పొందలేనప్పుడు ఆ మనిషి పడిన బాధను మనం తప్పక అనుభవించవలసి వస్తుందని వారు తెలుసుకోలేక పోతున్నారు. అన్యాయంగా, అక్రమంగా ఇతరులను బాధపెట్టి వారి దగ్గర నుంచి ధనం సంపాదిస్తున్నారు. అది కూడా వడ్డీతో సహా వారికి తిరిగి ఇవ్వాల్సి వస్తుంది.

మనం చేసే పనుల యొక్క గెలుపు ఓటములు మనం చేసుకున్న కర్మ ఫలితం మీద ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు, ఇద్దరు పిల్లలు పరీక్షలకు ఒకే విధంగా కష్టపడి చదువుకొని బాగా పరీక్షలు రాశారు, కానీ ఒకరికి ఎక్కువ మార్కులు, ఒకరికి తక్కువ మార్కులు వచ్చాయి. ఎందుకంటే, వారి కర్మ ఫలితం ఆధారంగా వారికి ఆ మార్కులు వచ్చాయి. ఇది భగవంతుడు ఇచ్చినది కాదు, మనకు మనమే చేసుకున్న కర్మ ఫలితం. ఇవన్నీ తిరిగి రావడానికి పది నుండి 15 సంవత్సరముల టైం పడుతుంది అంటే నువ్వు మంచి చేస్తే మంచి చెడు చేస్తే చెడు వస్తుంది కాబట్టి 15 సంవత్సరాల తర్వాత నేను ఎలా ఉండాలి అనేటువంటిది దీని మీద ఆధారపడి ఉంటుంది కేవలం మనం చేసే పనుల మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది ఇది సత్యం అని తెలుసుకుని మన జీవితమును మంచివైపుకు

అడుగులు వేయాలి. “అన్యాయార్జితం విత్తం దశ వర్షాన్ని తిష్టతి అన్యాయం” అంటే అన్యాయంగా సంపాదించిన ధనం పది సంవత్సరాల నీ దగ్గర ఉండి నువ్వు వ్యాపారం చేస్తే పెరుగుతుంది ఏకాదశి నీ దగ్గరకు వచ్చిన తర్వాత 11 వ సంవత్సరంలో నీ దగ్గర అన్యాయంగా సంపాదించిన డబ్బు, న్యాయాధితమైన డబ్బును కూడా అది వెంట తీసుకుని బయటకు వెళ్ళి పోతుంది. ఈ కర్మ సిద్ధాంతం ప్రకారం ఇంకొక ముఖ్యమైన సత్యం ఏమిటంటే మనకు తెలియక తప్పులు చేసి ఉంటాము కానీ ఇప్పుడు తెలుసుకుని మంచి పనులు చేస్తున్నాము మనం ఎంత మంచి పనులు చేసిన తప్పులు దోషాలు తగ్గించుకుని మంచి రాదు. నీ మంచికి మంచే కరెక్ట్ గా వస్తుంది చెడుకి చెడు కరెక్టుగానే వస్తుంది. మన జీవితంలో ఎవరికీ తెలియకుండా తప్పులు చేసినా కూడా మన తప్పులు మనకు తెలుస్తాయి కాబట్టి వాటిని సరిచేసుకోవాలి. భగవంతుడు కూడా మనం చేసే పనులకు, మనకు వచ్చిన ఫలితాలకు సాక్షి మాత్రమే. కానీ, బాబా వారిని, గురువులను పూజించడం వలన మనం తెలిసి తెలియక చేసిన పనులలోని కొంత దోషాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చు. అలాగే, గురువుగారు చెప్పిన సత్సంగాలు వినడం, ఆధ్యాత్మిక పుస్తకాలు చదవడం వలన పిల్లలు కానీ, ఇతరులు కానీ ఏవైనా పనులు చేసేటప్పుడు ఈ విషయాలు గుర్తుకు వచ్చి, ఇది మంచి లేక చెడా చేయవచ్చా, చేయకూడదా అని ఒక్క నిమిషం అయినా ఆలోచించగలుగుతారు. అందుకు గురువును గానీ, భగవంతుని గానీ ప్రార్థించాలి. మంచి పనుల ద్వారా పుణ్యం సాధిస్తే స్వర్గం, చెడు పనులు చేసి పాపాన్ని

పొందితే నరకం, జ్ఞానాన్ని పొంది పవిత్రులైతే మోక్షం లభిస్తాయని భారతీయుల నమ్మకం. మనిషి మరణించిన వెంటనే జీవి చేసుకున్న కర్మ ఫలితాలను బట్టి ఆ ఫలితాలను అనుభవించే జన్మను వెంటనే పొందుతాడు. ఉదాహరణకు, కొందరు పుట్టినప్పటి నుంచి సుఖసంతోషాలతో, ఆనందంగా, అన్న వస్త్రాలకు, ధన సంపదలకు లోటు లేకుండా పుడతారు, కొందరు కటిక దారిద్ర్యంలో పుడతారు. ఎందుకంటే, వారు చేసుకున్న కర్మ ఫలితాలను బట్టి ఆ జన్మలను పొందాల్సి వస్తుంది. పిల్లలు గానీ, ఇతరులు గానీ వారు చేయబోయే పనులను, చేస్తున్న పనులను ఒకటికి రెండుసార్లు ఎవరికీ ఇబ్బంది కలగకుండా, ఎవరు బాధపడకుండా చేసుకోవాలి. అప్పుడే సుఖప్రదమైన మానవ జీవితం సంతోషంగా ఉంటుంది.

హిందూ సంప్రదాయం ప్రకారం వేదాలు ఉపనిషత్తులు మన పూర్వీకులు తెలిపిన విధముగా ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు వెళ్లడానికి మన అభివృద్ధికి, జ్ఞానం కొరకు మరియు శాంతి కొరకు ఈ క్రింది తెలిపిన ప్రధానమైన యోగాలు ఉపయోగపడతాయి

కర్మయోగం

జ్ఞానయోగం

భక్తి యోగం

బాబా వారిది కర్మయోగ ప్రధానమైన సిద్ధాంతం

(2)
. మన
పని అయినా లేక ఇతరుల పని అయినా కూడా మనం చేస్తామని మాట ఇచ్చిన తరువాత త్రికరణశుద్ధిగా చేయవలెను కొన్నిసార్లు మనం ఏం చేస్తామంటే మన పని అయితే మనము శ్రద్ధతోని త్వరగా ఉన్నతంగా

జ్ఞాన యోగం అంటే దేవుడు ఎవరు? నేను ఎవరిని అని ఆలోచించుకుంటూ తర్క వితర్కాలలో జీవించడం

(3)
.

భక్తి జ్ఞాన కర్మయోగాలు ద్వారా దేవుడిని చేరుకోవచ్చును అని వేదములు చెబుతున్నాయి వేదాల బోధన మనిషి భక్తి మార్గంలో జ్ఞానమార్గంలో కానీ దేవుని చేరుకోవడం చేతకాకపోతే పదిమందికి మేలు చేసి, వారికి సేవ చేయడం ద్వారా కూడా దేవుని ఏరుకోవచ్చును అలా దేవుని చేదుకోవడమే మానవ జీవితం యొక్క లక్ష్యము అని వేదాలు చెబుతున్నాయి

(4)
.

పంచ సంస్కారాలు:

పంచ సంస్కారాలు పాటించడం వలన మనుషులు మంచి మార్గంలో ప్రయాణిస్తారు సమాజం కూడా బాగుంటుంది

(5)
.

ప్రశ్నించుకో

జాగ్రత్తగా పరిశీలించుకో

పరీక్షించుకో

సంస్కరించుకో

సమాధానపరచుకోవడం

1.ప్రశ్నించుకో:

చిన్నపిల్లలు కానీ యువతరం కానీ తమను తాము ప్రశ్నించుకోవలెను. తమ చేసే పనులు అన్ని న్యాయంగా ధర్మంగా చేస్తున్నామ లేక ఏమైనా

తప్పులు చేస్తున్నర అనేది వారు ప్రశ్నించుకోవలెను. అలా చేస్తున్నప్పుడు మనకు ఎదుటి వాళ్ళ తప్పులు గుర్తొస్తాయి కానీ మన తప్పులు మనకు గుర్తు రావు సహజంగా మనల్ని ఎదుటివారు ఏమన్నా ఇబ్బంది పెడితే మనం పదే పదే వాళ్ళ తప్పులను గుర్తు చేసుకుంటాము అలా చేయడం వలన మనం వాళ్ళ తప్పులను తుడిచి వేస్తున్నాను, మరియు వాటిని పదే పదే గుర్తు చేసుకోవడం వలన అవి మన బుద్ధి గ్రహిస్తుంది దాని ద్వారా తప్పులు మనం కూడా చేసే ప్రమాదముంది, మనం కోరి ప్రమాదము తెచ్చుకుంటున్నాము కనుక ఎదుట వాళ్ళ తప్పులను ఎత్తిచూపడం మానివేసి, మనం మనల్ని మనము ప్రశ్నించుకొని మన తప్పులు ఏమైనా చేసి ఉంటే వాటిని సరి చేసుకోవాలి, ఒకసారి చేసిన తప్పుని మరలా మనము దాన్ని చేయకూడదు

జాగ్రత్తగా పరిశీలించుకో:

మనం చేస్తున్న పనులను మనం పరిశీలించుకొనవలెను మనం చేస్తున్నది తప్ప లేక రైట్, లేక మనం మాట్లాడేటప్పుడు ఎవరినైనా ఇబ్బంది పెడుతున్నామా అనేది పరిశీలించుకోవాలి ఆత్మ విమర్శతో పరిశీలించుకుంటే ప్రతి మనిషికి తనలోని లోపాలు చక్కగా తెలుస్తూ ఉంటాయి. షిరిడి సాయి ప్రార్థిస్తే వాటికి నివారణలు కూడా మనం మనకి పూరింప చేస్తారు

(6)
.

3.పరీక్షించుకో:

ఇప్పుడు మనం చేసిన పనులను పరిశీలించుకున్న తర్వాత పరీక్ష చేసుకోవాలి. అసలు ఏమైతుంది మనం

ఇలా ఉంటే ఏమవుతుంది అనేది ఒకసారి పరీక్షించుకుని చూడవలెను ఉదాహరణకి నీతో పని చేసే వాళ్ళు నిన్ను ఏదో ఒక మాట అన్నారు. ఏదో ఒక టెన్షన్ లో అలాగే నువ్వు తిరిగి మాటలు మాట్లాడావంటే అక్కడ ఇద్దరికీ కూడా ఘర్షణ అయిపోతుంది అలా కాకుండా నువ్వు కొంచెం కామ్ గా ఉంటే సిచువేషన్ ఎట్లా ఉంది అనేది పరీక్షించుకోవాలి.

4 సంస్కరించుకో:

పరీక్షించుకున్నప్పుడు మనకు ఒక ఎక్స్పీరియన్స్ అవుతుంది ఆ ఎక్స్పీరియన్స్ నుంచి మనం నేర్చుకోవాలి. అంటే మనం ఎలా ఉండాలి అనేది తెలుసుకోవాలి దానినే సాధన చేయాలి చేస్తూ ఉంటే మనకి ఆ స్థితి వస్తుంది ఇప్పుడు మనం ముందు చెప్పినట్లుగా మనం కామ్ గా ఉండడం వలన అక్కడ ఘర్షణ లేదు అదే రిపీట్ చేయడం వలన మనము సంస్కరించుకుంటాము ఇలా సాధన చేయడం వల్ల కొంతకాలం తర్వాత అబద్ధాలు కూడా మనం ఆడలేము.

5.సమాధానపరచుకోవడం:

సంస్కరించుకున్న తర్వాత వదిలేయకూడదు దానిని సమాధానపరుచుకోవాలి అంటే ఇది కరెక్టే ఇలా ఉండాలి, మనం ఇలా చేస్తున్నాము, ఇలాగే చేయాలి, కుదిరితే ఇతరులకు కూడా దానిని మనం తెలియపరచాలి అలా మనలను మనం మార్చుకోవాలి కుదిరితే చుట్టుపక్కన వాళ్ళని కూడా మార్చగలగాలి. ఈ విధంగా పంచ సంస్కారాలు మనిషిని మంచి

మార్గంలోకి తీసుకువెళ్తాయి మనుషులు ఇతరులను ఇబ్బంది పెట్టకుండా ఉంటాయి కాబట్టి యువతరం దీనిని చిన్నతనం నుంచే అలవర్చుకోవాలి.

మనస్సు:

పిల్లలు కానీ యువతరం గానీ, చదువులలో వృత్తి వ్యాపారాలలో భౌతికంగా అయినా మరియు ఆధ్యాత్మికంగా అయినా ముందుకు వెళ్లాలంటే మనస్సును అదుపులో ఉంచుకోవాలి, ఇంద్రియాలు అన్నిటికీ మనసే అధిపతి, మనస్సులో వున్న ఆలోచనలను బట్టి మనిషి ఆచరణలు ఉంటాయి, మనస్సులో కావాలి అనే కోరిక కలిగితే ఎంత కష్టమైనా సరే దానిని సాధించుకుంటాడు అలాగే వద్దు అని నిర్ణయం తీసుకుంటే సర్వింద్రియాల కోరికలు నశిస్తాయి. కాకపోతే మనస్సువైరాగ్యభావాలతో నింపుకోవాలి అప్పుడు ఇంద్రియాలు బందీ అవుతాయి, కోరికలు ఎండిపోతాయి ఆవిరైపోతాయి నశించిపోతాయి ఇక్కడ బుద్ధి మాత్రం తక్కువే మనసు వైద్యులతో నిండిపోయినప్పుడు

(7)
.మనం మంచి ఆలోచనలనే ఎప్పుడు
మనసులోకి రానిచ్చుకోవాలి మన మనస్సులో పుట్టే ఆలోచనలకు మంచిని చూపిస్తే మంచివైపు చెడుని చూపిస్తే చెడివైపు పోతాయి మనస్సును అదుపులో ఉంచుకొనవలెను. చెడు ఆలోచనలను సాధ్యమైనంత వరకు రాకుండా చూసుకోవాలి మనం మనస్సుతో చేసే ఆలోచనలన్నీ నోటితో చెప్పే మాటలకు మనం చేసే పనులు అన్నీ ఒకే రకంగా ఉండాలి దీనినే త్రికరణ శుద్ధి అంటారు, అంటే మనం ఏ పని అయినా చేయాలనుకున్నప్పుడు, ఆలోచించుకుని దాని నుంచి ఎదురయ్యే జయాలు, అపజయాలు, ఎంతవరకు చేయగలుగుతాం,

సాధ్యాసాధ్యాలు మనస్సులో ఆలోచించుకోవాలి అప్పుడే మనం ఇతరులకు కమిట్మెంట్ ఇవ్వాలి. ఆ తరువాత దానిని సరైన విధంగా మనస్సులో వచ్చే ఆలోచనలను ఆచరణ రూపంలో తీసుకొచ్చి ఆ పనిని పూర్తి చేయాలి అలా కాకుండా మనస్సులో మాట ఒక రకంగా, చెప్పిన మాట ఒక రకంగా, పనులు ఒక రకంగా ఉంటే ఈ లోకంలో మనలను ఎవరూ నమ్మరు. మాట్లాడిన మాట తన ఆలోచన చర్య ఒకే రకంగా ఉంటే అదే మనిషి నడవడికను వారందరూ అనుసరించుదురుగాక.

మనస్సును అదుపులో పెట్టుకుని తమ విద్యాభ్యాసాల మీద శ్రద్ధ ఉంచి కష్టపడి చదివినచో ఉత్తమ ఫలితాలను పొందుతారు. బాబా వారి జీవిత చరిత్రలో తెలిపిన విధముగా మనస్సును అదుపు చేసి బుద్ధిని లయం చేయగలిగినప్పుడు మాత్రమే మనం భగవంతుని చూడగలం అలాగే మనస్సులోని ఆలోచనలు అంతం చేసి బుద్ధిని ఏకాగ్రం చేసి కష్టపడినచో ఉత్తమ ఫలితాలను పొందగలుగుతాం. మన మనస్సులో పుట్టిన ఆలోచనలు బట్టి బుద్ధి ప్రవర్తిస్తుంది. కావున మంచిదారిలో మనం సుఖసంతోషాలతో ఉంటూ ఇతరులకు తగినంత సహాయం చేయవలెను

(8)
. ప్రాపంచిక మాయ మనస్సును బట్టి పీడిస్తుంది మంచిగా మనిషి బుద్ధి యొక్క విచక్షణా జ్ఞానంతో దానిని చేదించాలి.

పరుగులు పెట్టే మనస్సును అదుపు చేయాలి సృష్టిలో సర్వ జీవులపై దయ కలిగి ఉండాలి. అన్న వస్త్ర దానాదులు చేయాలి మనకు తెలిసిన జ్ఞానం లోకంలో అర్హులకు పంచాలి అభ్యాస వైరాగ్యాతోనే వాయిరూప మనస్సును అరికట్టాలి. మంచి బుద్ధి

అంటే నా కష్టం నాకు మిగిలితే చాలు ఇతరులు చిన్నది కూడా వద్దు అని తెలుసుకునే విధంగా పనిచేయాలి.

మనస్సును జయించుట, లోకాన్ని జయించుట, లోకంలో ఆకర్షణలు వచ్చి మన మీద పడినప్పుడు కోరికలతో వాటిని మనమే మనపై వేసుకుంటాము అన్ని రకాల అడ్వర్టైజ్మెంట్లు మనిషిని ఆకర్షించుకోవడానికి గాని మనిషికి మేలు చేయడానికి మాత్రం కాదు అందువలనని సాధకులు విషయాలను వదిలేస్తారు.

మనస్సు,బుద్ధి,చిత్తము,అహంకారము అనే నాలుగు రకాల వికారాలు మనిషి పతనానికి ముఖ్య కారణాలు అవుతున్నాయి ఆ విషయాన్ని తెలుసుకొని వీటిని అదుపులో పెట్టుకోవడం వలెను

(9)
.

మంచి చెడు

మంచి చెడుల సమ్మేళనమే మానవ జీవితం, మన చుట్టూ ఉన్న వాళ్లకి మనము చేయగలిగినంత మంచి చేయవలెను కానీ చెడు చేయరాదు. “మంచి మనిషికి అపకారం చేస్తే ఆ మంచి మనిషి యొక్క మంచితనానికి ఉన్న శక్తిని బట్టి చెడు ఫలితాన్ని అనుభవించవలసి ఉంటుంది”

(10)
.

(11)
.మంచి మాటలతో ఇతరులకు సహాయం చేసిన లేక మనోధైర్యాన్ని కలిగించిన పుణ్యం అనే దాన ఫలితం వస్తుందని, మాట్లాడడం పెద్ద కష్టమైన పని ఏమీ కాదు, కానీ అనవసరంగా మాట్లాడకూడదు, అవసరమైతే, ఇతరులకు మంచి కలిగించే విషయాలు మాట్లాడడం వలన పుణ్యం వస్తుంది అలాగే మనం ఇతరులను బాధ

పెట్టేటట్లు మాట్లాడినా, మంచికి బదులుగా చెడు మాట్లాడినా కూడా దోషం వస్తుంది కర్మ సిద్ధాంతంలో తెలిపిన విధంగా మంచి మాట్లాడితే మంచి చెడు మాట్లాడితే చెడు తప్పక తిరిగి వస్తుంది. రుణానుబంధాలు వడ్డీతో సహా తిరిగి చెల్లించుకొనవలెను.

(12)
. ఇతరుల యొక్క చెడ్డ గుణాలను గుర్తు చేసుకోవడం లేక చెడ్డ గుణాన్ని చెప్పడం లాంటివి చేయకూడదు ఎందుకంటే అలా చేయడం వల్ల చెడ్డ గుణాలు మన మనస్సులో కూడా పాతకపోతే ఉంటాయి దానికి బండ్లు ఇతరులు మంచి గుణాలను మంచి వ్యక్తిత్వాలను గుర్తు చేసుకుంటూ ఇతరులకు చెప్పడం ద్వారా మనలో కూడా మంచి గుణాలు అభివృద్ధి చెందుతాయి

(13)
.

ప్రతి మనిషి ఎదుటి మనిషిలోని మంచిని పరిగ ఏరుకునట్లు ఏరుకొని ఆ మంచిని పరిశీలించి, పరీక్షించుకుని మంచి అయితే దానిని తాను కూడా అలవాటు చేసుకుంటూ ముందుకు సాగాలి.

మనం మన చుట్టూ ఉన్నవారి మంచి చెడులను గ్రహించగలగాలి, మనిషి సంపాదించుకున్న మంచి చెడులే నిజమైన ఆస్తులు.ఇలా మనం తెలుసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు పెద్దల అనుభవాలను గ్రహించి నడుచుకోవడమే కర్తవ్యంగా భావించాలి.

మనం మంచి పనులు మొదలు పెట్టాలనుకున్నప్పుడు ముహూర్తాలు ఏమి అక్కరలేదు అయమ్ముహూర్త సుమహూర్తం అంటూ ముందుకు సాగాలి. సత్యాకర్మ ప్రారంభానికి తర్జన బర్జనలు ఉండరాదు మంచి

పనులు చేసి కూడా మనం అందరికీ చెప్పుకోనక్కర్లేదు చేసిన వారు గుర్తు పెట్టుకున్న పెట్టుకోకపోయినా భగవంతుడికి తెలుసు అది మంచి పని అని. మంచి పనిని బాహటంగానే చేయవచ్చు

(14)
. అది చిన్నదైనా పెద్దదైనా కూడా అది మంచిదైతేచాలు.

మనిషి స్వతహాగా స్వేచ్ఛ జీవి ఈ స్వేచ్ఛ సత్య, ధర్మ,న్యాయాలు, నీతి నిజాయితీలు అనేకట్టుబాట్లలో కట్టుబడి ఉంటేనే స్వేచ్ఛఆనందాన్ని ఇస్తుంది.

అధర్మం అన్యాయలు ఎదుటివారిని బాధించి ఇబ్బంది పెట్టైనా సరే మనం సుఖంగా ఉండాలి అనుకుంటాయి, కానీ ధర్మ మార్గ ప్రయాణం తన చుట్టుపక్కల ఉన్న వాళ్లను సమాజాన్ని కూడా శాంతియుతంగా తీర్చిదిద్దుతుంది అందరూ బాగుండాలి అని అనుకుంటుంది సర్వేజనా సుఖినోభవంతు సత్య ధర్మ న్యాయ నీతులు పునాదిరాళ్లు లాంటివి. అందరితో స్నేహంగా జీవించుట నేర్చుకోవాలి కలిసిన చుట్టూ ఉన్న వారితోటి ఆనందంగా ఉండవలెను అనవసరమైన విషయాల్లో పాలుపంచుకొని రాదు.

కర్తవ్య పాలన

(15)
. కర్తవ్యం అంటే చేయవలసిన పనిని చేసి తీరాల్సిందే ప్రాణాలు కంఠంలో నుంచి బయటకు పోయే వరకు మనం చేయవలసిన పనిని చేస్తూనే ఉండాలి ఇంకా ప్రాణం పోతే మనం చేయడానికి ఏమీ ఉండదు. భగవంతుడు మనకు అప్పజెప్పిన కర్తవ్యములను మనం సక్రమమైన రీతిలో చేయవలెను, మన కర్తవ్యములను సక్రమంగా

పూర్తి చేసుకున్నట ముఖ్యము. ఆ కర్తవ్యపరిపాలనను సక్రమంగా ఆచరణలో పెట్టుకుంటే దేవుడితో కూడా పని ఉండదు. అలాకాకుండా చేయవలసిన పనులను చేయనచో దోషము వచ్చును, మరలా ఆ దోష ప్రభావం వలన కర్మలను అనుభవించవలసి వస్తుంది. కర్తవ్యకర్మలన్నీ చక్కగా చేయాలి ఇప్పుడు చేయుటకు ముందుగానే తెలుసుకోవాలి. బాగా కర్తవ్యం చేయడం వలన జ్ఞానం ఉదయిస్తుంది తెలిసి చేసినందువలన చిత్తశుద్ధి ఏర్పడుతుంది జ్ఞాన కర్మల సమాన్వయంతో నిశ్చల భక్తి కుదురు సాయిపై

(16)
..

కర్తవ్యం కర్మలన్నిటినీ మనిషి పరమ పవిత్రంగా చేస్తూ ఉండాలి. కర్తవ్యం అంటే నువ్వు చేయవలసిన పనులు ఉంటాయి ఇంట్లో కొన్ని బాధ్యతలు ఉంటాయి. బాధ్యతలు చేయకుండా ఊరికినే బజార్లో తిరిగితే లాభం రాదు. బాధ్యతలు సక్రమంగా చేస్తేనే నీ జీవితం బాగుంటుంది.

చేయవలసిన పనులను చేయకపోతే తప్పు అవుతుంది ఇప్పుడు విద్యార్థి దశలో ఉంటే చక్కగా చదువుకోవాలి లేదా కుటుంబ యజమానిగా ఉంటే తల్లిదండ్రులను చూడడం కుటుంబ సభ్యులను బాగా చూసుకోవడం సంపాదించుకోవడం నీ బాధ్యత నీవు సక్రమంగా నిర్వహించవలెను.

భక్తి:

మనిషిని ఆశయాలను బట్టి భక్తి ఉంటుంది ఇది మూడు రకాలుగా ఉంటుంది

1. తమస భక్తి: అసూయ కోపము హింస దోషముగా మాట్లాడట లేదా బుద్ధి కలిగి ఈర్ష్య అసూయలతోటి పూజించేవారు. ఇతరులకు బాధపెట్టే బుద్ధి కలవారు పక్కవారు ఎదుగుతుంటే చూసి ఓర్చుకోలేనివారు వీరు భగవంతుని పూజించినా కూడా వీరి పుణ్యానికి బదులు పాపం సంపాదిస్తారు.

రాజ్యసభక్తి పేరు ప్రతిష్టలు గొప్పలు కొరకు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి భగవంతునికి పూజ చేస్తారు గొప్ప పేరును ఆశించి చేస్తారు వీరు పూజలు దీనివలన ఏమి ఉపయోగం ఉండదు

సాత్విక భక్తి వీరు దేవునిపై సంపూర్ణ విశ్వాసంతో భక్తి శ్రద్ధలతో భగవంతుని పూజిస్తారు వారి పాపములు తొలగించుకొనుటకు మరియు పుణ్యం సంపాదించుకొనుటకు భగవంతుని నామస్మరణ చేస్తూ నవవిధ భక్తి మార్గములు అనుసరించి పూజిస్తారు వీరు ఇతరులను గౌరవిస్తూ వారికి కూడా మంచి చేయాలి అనే బుద్ధి కలిగిన వారు వీరి ప్రవర్తన ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా ఉండదు. ఇలా చేయడం వలన మీరు కర్మ ఫలితములను తొలగించుకొని భగవంతుని ఐక్యమయితారు. తాత్విక భక్తులు చేసే పనులు విషయాలు అవుతాయి వీరి ప్రవర్తన వల్ల భగవంతుడు వీరికి అనుగ్రహాన్ని ప్రసాదిస్తారు

(17)
.

శ్రీ షిరిడి సాయి తత్వబోధామృతంలో 746 వ పాయింట్

(18)తెలిపిన విధముగా భౌతిక జీవితంలో
ఉన్న కూడా మనిషి మన భారతీయ సంప్రదాయాన్ని అనుసరించి ఎవరైనా కూడా ఈ క్రింది తెలిపిన ఈ

మూడింటిని సంపాదించుకొనవలెను తద్వారా ఆధ్యాత్మికముగా ముందుకు వెళ్ళగలరు.

1. తప్పోబలము

2. పుణ్యఫలము

3.ధర్మబలము

తప్పోబలము ఇది తపస్సు ద్వారా సాధించవలెను మనకు వీలైనన్నిరోజులు సాధన చేసుకొనవలెను మనం రోజు ఇంట్లో చేసుకునే ధ్యానమునకు ఇది భిన్నముగా ఉండెను కుదిరితే సంవత్సరంలో ఒకసారి లేదంటే నెలకి ఒకసారి అయినా ఆశ్రమాలకు వెళ్ళు చేయు సాధన ద్వారా తప్పోబలమును పొందవచ్చును

పుణ్యఫలము ఎవరి ఆర్థిక స్థితిని బట్టి వారు యోగ్యులైన వారికి దానధర్మములు చేయవలెను ఈ దానధర్మములను కూడా గుప్త రూపంలో చేసినచో వాటి ఫలితములు పొందగలము.

ధర్మబలము మనము ఏ పని చేసినా ఎవరితో చేసిన ధర్మంగా న్యాయంగా చేయవలెను అది ఇంట్లోవారైనా బంధుమిత్రులైన చుట్టుపక్కల వారైనా ఎవరైనా కూడా ధర్మముగా వ్యవహరించవలెను.

స్నేహం:

సాధారణంగా మనం ఏం చేస్తామంటే మన చుట్టుపక్కల వారితోటి, మన సహిద్యోగులతోనూ లేక చదువుకునేవయస్సులో తోటివిద్యార్థులతోనూ మనం స్నేహం చేస్తాము. మనం స్నేహితులను ఎంచుకునేటప్పుడు జాగ్రత్తగా వారి గుణములను

ఎట్లా చేశారో నువ్వు చూస్తావు కాబట్టి నీకు అర్థం అవుతుంది మంచిగానే ఉంటావు కానీ ఇప్పుడైతే అవసరం అవుతుందో అవకాశం వచ్చినప్పుడు తప్పు చేసేస్తాము అందుకని ముందు నుంచే చెడ్డ స్నేహం మానుకోవాలి. పిల్లలైనా పెద్దవారైనను చెడ్డవారి స్నేహము చేయరాదు. దుష్టుడికి దూరంగా ఉండాలని మన పెద్దవాళ్ళు చెప్పేవారు ఎందుకంటే మనం కూడా వాళ్ళలాగా తయారవుతాము కాబట్టి స్నేహితులను ఎంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఎంచుకోవాలి. మంచివారి స్నేహంతో జ్ఞానం చెడ్డవారి స్నేహంతో అజ్ఞానాలు అంటుకుంటాయి.

మిత్ర దోహము గొప్ప పాపమై మనిషిని చుట్టుకుంటుంది

(19)
. నిజ స్నేహితులను మనం లాభం
పొంది తిరిగి వాళ్లకు లాభం చేయకపోతే అది గొప్ప పాపం అవుతుంది. ఇప్పటికైనా స్నేహితుడికి ఇచ్చిన మాటని నిలబెట్టుకోవలెను ఒకవేళ నిలబెట్టుకోలేకపోతే అంతకంటే మించిన నీచుడు ఉండడు.

మంచి వారి స్నేహం అబ్భగానే - సుఖము సౌఖ్యము శాంతులు కలుగును.

చెడ్డవారి స్నేహం ఎప్పుడూ – కలహముతోనే ముగించు చివరికి

(20)
.

సాయి అష్టాంగ యోగం

మనం మానవ జీవితంలో ఆధ్యాత్మికంగా గాని భౌతికంగా కానీ ఏదైనా సాధించాలి అంటే ఈ 8 విషయాలు చాలా ముఖ్యమైనవి

(21)
.

1.కుటుంబ సంబంధ బాంధవ్యాలను సక్రమంగా నిర్వర్తించాలి.
2.చెడు అలవాట్లు ఉండకూడదు 3.అరిషడ్వర్గాలును తొలగించుకోవాలి
4.ఆత్మ తత్వం గురించి తెలుసుకోవాలి
5.పరతత్వం గురించి తెలుసుకోవాలి
6.అభ్యాస వైరాగ్యాలు
7.పుణ్యబలం
8.మోక్షం

కుటుంబ సంబంధ బాంధవ్యాలను సక్రమంగా నిర్వర్తించాలి:

ఈ కుటుంబంలోనే ఎందుకు పుట్టాం ఎందుకు ఈ తల్లిదండ్రులకే జన్మించాము అని ఆలోచిస్తే రుణానుబంధము చేత నువ్వు వాళ్లకు ఇవ్వడానికో లేక నువ్వు తీసుకోవడానికి జన్మించి ఉంటావు. రుణం అంటే బాకీ దాన్ని అనుసరించి జరిగే ఒక బంధం అది చక్కగా అర్థం చేసుకుని అందరితోనూ మంచిగా ప్రేమానురాగాలతో మెలగవలెను నువ్వు అంతకుముందు ఎవరినైనా మోసం చేయడం లేక కష్టనష్టాలను కలిగించి ఉంటే ఇప్పుడు నువ్వు వాటిని అనుభవించవలెను డబ్బు ఎలా అయితే అప్పు ఇస్తే తిరిగి వస్తుందో అలాగే మనం వారికి ఆనందం కలిగించే పనులు చేస్తే ఆనందం, దుఃఖం కలిగించే విధంగా ప్రవర్తించి ఉంటే దుఃఖం కలగడం లాంటివి జరుగుతాయి దీనిని యువతరం చక్కగా అర్థం చేసుకుంటూ ఎవరిని బాధ పెట్టకుండా మన కర్మలను అనుభవిస్తూ కుటుంబంలో వారందరితోనూ మంచి ప్రవర్తనతో మెలుగుతూ, మన బాధ్యతలను సక్రమంగా

నిర్వర్తిస్తూ కర్మబంధములో నుంచి విముక్తి పొందవలెను.

చెడు అలవాట్లు ఉండకూడదు:

చుట్ట బీడీ సిగరెట్ జూదం తాగుడు వ్యభిచారం అనేవి చెడు అలవాట్లు. అవి చాలా ప్రమాదకరమైనవి ఒకసారి మనం వాటికి బానిసలమైతే దాని నుంచి మనము బయటపడటం చాలా కష్టసాధ్యమైనది. మనం ఈరోజు సమాజంలో చాలా కుటుంబాలను చూస్తున్నాము ఇంట్లో యజమాని తాగుడికి బానిసలైపోయి ఉన్న ఆస్తిని పోగొట్టుకుని కుటుంబం అంతా చిన్నభిన్నం అయిపోతున్న సంఘటనలను చాలా మనం చూస్తున్నాం

యువతరం కూడా వాటికి బానిసలై తమ జీవితాన్ని కోల్పోతున్నారు కొందరు అయితే చెడు ప్రవర్తన గల వారి మాటలను నమ్మి సంఘవిద్రోహ కార్యక్రమాలకు చెడు మార్గంలో పయనిస్తూ వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఏదైనా మనము మొదలు పెట్టడం తేలికే కానీ దాని నుంచి బయటకు రావడం చాలా కష్ట సాధ్యమైనది ఒకసారి అలాంటి చెడు అలవాట్లు మనం చేసి వాటి వలన ఎవరైనా ఏదైనా కోల్పోతే దాన్ని మనం వాళ్ళకి తిరిగి ఇవ్వలేము

చెడు అలవాట్లు చుట్ట బీడీ సిగరెట్ జూదం తాగుడు వ్యభిచారం వంటివి చెడు అని తెలిసిన తర్వాత ఆ చెడు అలవాటుకు దూరంగా ఇంద్రియ నిగ్రహంతో ఉండవలెను. మనకు అనవసరమైనది వినకూడదు చేయకూడదు చూడకూడదు దానినే ఇంద్రియని గ్రహం అంటారు. మనకి ఏదైనా చేయాలనిపిస్తే దాని గురించి బుద్ధితో ఆలోచించి దాని వలన జరుగు మంచి చెడుల గురించి ఒక

అవగాహన చేసుకుని అప్పుడు నిర్ణయం తీసుకొనవలెను.

అరిషడ్వర్గాలును తొలగించుకోవాలి:

ఈర్ష్య స్వార్థం ద్వేషం అసూయ కోపం అహంకారం మమకారాలు ప్రతి మనిషిలోనూ ఉంటాయి. కానీ అవి మనిషిలో ఉన్నాయి అన్న విషయం మనిషి తెలుసుకోలేక పోతాడు, కానీ ఆ గుణాలు మనలో ఉన్నట్లు ఇతరులకు తెలుస్తుంది. తప్పు మనం చేసినా కూడా అలా వాళ్ళు చేయడం వల్ల మనం ఇలా ప్రవర్తించామనుకుంటాము కానీ మనలో ఉన్న గుణాలను మనము తెలుసుకోలేము మనకు లేదు అని బాధపడినప్పుడు మనకు ప్రాప్తం ఉన్నదాన్ని బట్టి భగవంతుడు మనకి ఇస్తాడు అలా కాకుండా పక్క వాళ్లకి ఉంది అని బాధ పడడం అది చాలా చెడ్డ గుణము. బాబా వారి జీవిత చరిత్రలో రెండు మేకల కథలోను తెలుసుకున్నాము తమ్ముడిని చంపి ధనాన్ని సొంతం చేసుకుందాము అనుకుంటాడు ఆ చెడ్డ గుణాలు వలన మానవ జన్మ నుండి జంతు జన్మకు దిగజారి పోతాడు అలాగే ఈ చెడ్డ గుణాలు మనిషిని పాతాళానికి తొక్కువేస్తాయి నువ్వు నీ అభివృద్ధి కొరకు కష్టపడు ఎదుటి వాళ్లు బాగున్నారని ఓర్వలేని తనము వాళ్ళు బాగుపడితే సంతోషంగా ఉండలేకపోవడం లాంటివి చేయకూడదు. మనం ఆలోచించుకోవాలి ఎందుకు కోపం తెచ్చుకుంటున్నాము లేక ఎదుటివారిని చూసి ఎందుకు ఈర్ష్య పడుతున్నాము, మనకు మనము ప్రశ్నించుకుంటే తెలుస్తాయి. ఆ గుణాలు మనలో ఉండకూడదు అనుకుంటే వాటిని మెల్లగా తొలగించుకోవాలి. కానీ అది అంత తేలిక కాదు 15 16

సంవత్సరాల వయసు నుంచి మొదలు పెడితే వాటిని తగ్గించుకోవచ్చును ఇది పిల్లలు యువతరం వారి కి ఊహ తెలిసినప్పటి నుంచి ఆచరిస్తే ఇది వారికి సాధ్యమైన విషయం.

ఆత్మ తత్వం గురించి తెలుసుకోవాలి:

ప్రతి మనిషి కూడా ఆత్మ తత్వం గురించి తెలుసుకోవాలి అసలు ఆత్మ అంటే ఏంటి అసలు మనం ఎక్కడి నుంచి వచ్చాము ఈ చావు పుట్టుకలు చదరంగం నడిపించేది ఎవరు? ఈ కనిపించే సూర్య చంద్రులను నడిపించేది ఎవరు, ప్రాణం పోయిన తర్వాత ఆత్మ ఎక్కడికి వెళుతుంది ఇన్ని వేలకోట్ల జీవుల మధ్య మానవ జన్మనే మనం ఎందుకు పొందాము మనలో చెడు గుణాలు ఈర్ష్య స్వార్థం ద్వేషం అసూయ కోపం అహంకారం మమకారాలుఉంటే ఆత్మ తత్వం తెలియదు. ఆ చెడు గుణాలు ఎట్లా వదిలేయాలి అని ఆలోచించాలి. మనిషి జీవితం లో పడు ఉడుదుడుకులు ఎన్ని రోజులు, కష్టం నష్టం అవమానం కలిగిందని బాధపడుతున్నాము ఎలా అయితే ఎండిపోయిన ఆకులు రాలిపోయి చిగుళ్ళు వస్తాయో అలాగే కష్టాల వెనుక సుఖాలు వస్తాయి అలాగే ఈ చిన్ని జీవితం సాగుతుంది కాబట్టి ఆ తర్వాత తత్వం గురించి తెలుసుకోవాలి అప్పుడే జ్ఞానం లభిస్తుంది

పరతత్వం గురించి తెలుసుకోవాలి:

ఈ సృష్టి ఎలా ఏర్పడింది, ఈ సృష్టిని నడిపించేది సూత్రధారి ఎవరు ఋతువులు కాలగమనం ఇవన్నీ నిర్దేశించింది ఎవరు? ఇన్ని కోట్ల సంవత్సరం నుంచి సూర్యుడుని మండిస్తున్నది

ఎవరు? అసలు ఆత్మ తత్వం గురించి పరిగత్వం గురించి తెలుసుకోవాలని తెలియకపోవడమే అహంకారము. పరులకు సహాయం చేస్తూ మన వాళ్ళు ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఉండవలెను. ఈ సృష్టి అంతా నిండిపోయింది భగవంతుడే అని మనస్ఫూర్తిగా నమ్మి భగవంతుని గురించి తెలుసుకోవడమే పరతత్వం అంటారు.

అభ్యాస వైరాగ్యాలు:

అభ్యాస వైరాగ్యాలు అభ్యాసం అంటే సాధన, వైరాగ్యం అంటే ఏమీ లేదు. మనం ఆత్మ తత్వం గురించి పరతత్వం గురించి తెలుసుకోవడానికి ముందుగా ఈ అభ్యాస వైరాగ్యాల గురించి తెలుసుకోవాలి. వైరాగ్యం అంటే ఏమిటి? మనం పుట్టినప్పుడు మనతో పాటు మనం ఏమి తీసుకురాలేదు చనిపోయినప్పుడు కూడా మనతో పాటు ఏమి తీసుకు వెళ్ళడం లేదు కానీ ఈ జీవితంలో మనం మన వారి కోసం కొడుకు కూతురు కోసం మన కోసం ఎంతో డబ్బును సంపాదిస్తున్నావ్. మోసాలు చేస్తున్నావు అన్యాయంగా సంపాదిస్తున్నాము. కొందరు న్యాయంగా సంపాదించిన జీవితాన్ని అంతా సంపాదించడానికి ఉపయోగిస్తున్నారు కానీ చనిపోయినప్పుడు మనతో ఇవేవీ తిరిగి రావు మనం చేసుకున్న కర్మ ఫలాలు మాత్రమే మనతో వస్తాయి అని తెలుసుకోగలగాలి. సంపాదన కూడా అవసరమైనదే మనం జీవించడానికి సరిపడి సంపాదనను న్యాయమైన పద్ధతిలో సంపాదించుకోవాలి.

మనం వెళ్లేటప్పుడు ఏది తీసుకువెళ్ళము అని తెలుసుకోగలిగితే ఈ కోరికలు లేని విధంగా

జీవించగలము కానీ కర్తవ్యమును సక్రమంగా నిర్వర్తించవలెను గురువుగారి జీవిత చరిత్రలో సావిత్రిబాయికి బాబా వారు బోధించారు దేవుడే నీ ఇంటి ముంగిట నిలిచిన నీవు నీ కర్తవ్యములకు ప్రాధాన్యత ఇవ్వవలెను. మనం చేసుకున్న కర్మ ఫలాలను బట్టి భగవంతుడు మనలను అక్కడ ఉంచారు కాబట్టి మన కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తించి కర్మబంధము నుండి విముక్తి పొందవలెను. అలాగే మన జీవితమును కోరికలకు లొంగకుండా తృప్తితో మన కర్తవ్యములను పాటిస్తూ బయట ఏమీ లేదు అనే విషయాన్ని గ్రహించగలగాలి దీనినే వైరాగ్యం అంటారు దీనిని మనము సాధనగా చేయాలి మనల్ని మనము ప్రశ్నించుకోవాలి మన కర్తవ్యములను మనము సక్రమంగా పాటిస్తున్నామా ఒకవేళ పాటించకపోతే ఎందుకని ఆలోచించుకోవాలి సక్రమంగా కర్తవ్యం పాటిస్తూ వైరాగ్యభావంతో ముందుకు వెళ్లాలి

ఉదాహరణకు : మనకు ఆకలి వేస్తే మనమే తినాలి మన కోసం వేరే వాళ్ళు తింటే మన ఆకలి తీరుతుందా కాబట్టి చక్కగా మనం కర్తవ్యములను వైరాగ్యభావాలతో మనమే పాటించవలెను

నేటి యువతరం విషయవాంఛలతో కోరికలతో కనిపించినది కావాలని దాని కొరకు ఆశపడి కష్టపడి సంపాదించినదంతా దాని కొరకు ఉపయోగిస్తున్నారు. కొందరు అయితే తమ సంపాదనను ఖర్చులకే ఖర్చు పెడుతున్నారు కానీ పొదుపు చేసుకొనడం లేదు. ఎప్పుడైతే బయట వస్తువులలో ఏమీ లేదు అని తెలుసుకుని మన కర్తవ్యాలను మన సక్రమంగా

నిర్వర్తించాలని తెలుసుకోగలుగుతారో వాళ్ళ జీవితము ఆనందంగా సాగిపోతుంది అలా కాకుండా బయట వస్తువుల కొరకు పరుగులు పెడితే జీవితంలో కష్ట నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయించుకొనవలెను.

పుణ్యబలం;

ప్రతి మనిషి జీవితంలోను చాలా పుణ్యబలం అవసరమైనది ప్రతి మనిషి తనకున్నంతలో పుణ్య కార్యాలు చేయవలెను మనిషి మరణించినప్పుడు తనతో పాటు తీసుకుని పోగలిగినది పాప పుణ్యములు మాత్రమే ఎంత డబ్బు సంపాదించినా అది తన వెంట తీసుకువెళ్లలేడు కానీ ఆ సంపాదించిన డబ్బుతో ఇతరులకు సహాయం చేసిన లేక ఇతరులు కష్టాలను తీర్చిన తను పుణ్యం పొందవచ్చు ఉత్తమ జన్మను కూడా సంపాదించుకొనవచ్చును. పుణ్యబలం లేకపోతే ఆధ్యాత్మికంగా కూడా మనం ముందుకు వెళ్లలేము అసలు ఈ పుణ్యబలం ఎలా వస్తుంది ఉదాహరణకు నీకు తెలిసిన వారికి ఎవరికో ఇంట్లో యజమానికి అనారోగ్యంగా ఉంది చికిత్స చేసుకోనుటకు సరిపడు ధనము లేదు వాళ్ళ దగ్గర ఆ సమయంలో నువ్వు డబ్బు సహాయం చెయ్యి కుదిరితే లేదు అంటే ఎక్కడైనా ఉచిత వైద్యము చేస్తున్నట్లు తెలిస్తే ఆ విషయాలు పూర్తిగా తెలుసుకొని వారిని అక్కడ తీసుకెళ్లి వైద్యం చేయించడం ద్వారా ఆ యజమాని ఆరోగ్యం కలిగి తన కుటుంబ బాధ్యతలను తాను సక్రమంగా నిర్వర్తిస్తున్నాడు దానికి కారణం ఎవరు? నువ్వు సహాయం చేయడం వలన అప్పుడు ఎంతో

కొంత పుణ్యబలం నీకు వస్తుంది. పుణ్యం అనేది డబ్బు సహాయం చేస్తే మాత్రమే వస్తుంది అనుకోవడం పొరపాటే ఆహారం లేని వారికి ఆహారం పెట్టడం మాట సహాయం, దానం చేయడం మనకు దాన శాస్త్రం ఏం చెప్తుంది కుడి చేతితో చేసిన దానాన్ని ఎడమ చేతికి కూడా తెలియకూడదు అని తెలియడం వల్ల ఏమొచ్చింది ఏమీ రాదు ఈ జన్మలో కూడా ఈ పుణ్య బలాన్ని మనం ఎట్లా పొందొచ్చు కొన్ని కొన్ని పనులు మన జాతకంలో జరగాలని ఉండవు కానీ మనం చేసుకున్న పుణ్యఫలం వలన ఆ విషయాలు జరుగుతాయి ఇది మనకి హిందూ ధర్మం తెలుపుతుంది అలాగే మనం బాబా వారి జీవిత చరిత్రను చూస్తే మన ఇల్లు వరండా ఎవరైనా ఉండడానికి ఉపయోగించిన పుణ్యబలం వస్తుంది మనకు జ్ఞానం కావాలంటే పుణ్యబలం చాలా అవసరం మన తెలివితేటలు కొంతవరకే పనిచేస్తాయి ఒకవేళ మన తెలివితేటలతోటి ఎవరికైనా కష్టనష్టాలు కలిగించే లాగా మన ప్రవర్తన ఉంటే మనకు రవురవాది నరకాలు వస్తాయి అలాగే భగవంతుని ప్రార్థించడం ఆధ్యాత్మిక విషయాలను చదువుకోవడం గురువుగారు సత్సంగాలకు వెళ్లడం స్థూప ప్రదక్షిణాలు సాధనల ద్వారా పుణ్య బలాన్ని పెంచుకొనవలెను

పుణ్య బలం ప్రతి మనిషి జీవితంలోను చాలా ముఖ్యమైనది ప్రతి మనిషి తనకున్నంతలో పుణ్యాన్ని సంపాదించుకొనవలెను. పుణ్యాన్ని ఎలా సంపాదించుకోవాలని ఒకటి దానం చేయడం వలన రెండు భగవంతుని సేవ చేసుకోవడం ద్వారా. దానం మనం ఎవరికీ చేయవలెను అర్హత కలిగిన వారికి అలాంటి

నామస్మరణ శ్రీ సాయి నామములు లిఖించుట సాయి సేవకులైతే బాబా వారి కార్యక్రమాలను జరిపించుట ఇతరులకు బాబా వారి జీవిత చరిత్రను చదివి వినిపించుట వారిని కూడా ఆ మంచి మార్గంలో ముందుకు తీసుకువెళ్లడం తద్వారా కూడా పుణ్యబలాన్ని దక్కించుకోవచ్చును. జ్ఞానం పొందాలంటే పుణ్యబలం చాలా అవసరం తెలివితేటలు లేకపోయినా పరవాలేదు పుణ్యబలం సంపాదించుకోవాలి కానీ ఆ తెలివితేటలతో ఇతరులకు కష్టనష్టాలను కలిగిస్తే గౌరవాది నరక బాధలు అనుభవించవలసి వస్తుంది కాబట్టి యువతరం దీని గురించి శ్రద్ధగా ఆలోచించి సత్కర్మలు చేస్తూ ముందుకు వెళ్ళవలెను.

మోక్షం:

మోక్షం లేక స్థాయిలో ఐక్యమవ్వడం మోక్షం అంటే మోహనాశనం మనం బ్రతికుండగానే మనతో ఉన్న బంధాలన్నీటికి కూడా దూరం అవ్వగలిగితే మృత్యువు ఏమి చేయలేదు దాన్నే మృత్యువుని జయించడం అంటారు మోక్షం పొందాలంటే ఈ క్రింది రెండు ఉండకూడదు.

1. నీ వెనక తప్పుల నిల్వ ఉండకూడదు
2. ఎవరికి రుణపడి ఉండకూడదు.

నువ్వు ఎవరికి ఏది ఇచ్చినా కూడా నీ చెయ్యే పైనుండాలి. ఆత్మమనిషి శరీరం నుండి వేరే మరలా ఇంకో శరీరంలో జన్మించకపోవడాన్ని మోక్షం అంటారు. అంటే మనిషికి దేనిపైనా అసలు కోరికలు లేని విధంగా వైరాగ్య భావాలతో జీవితాన్ని

గడుపుతూ భగవంతుని సన్నిధికి చేరడమే మోక్షం, అలా కాకుండా కొందరు కోరికలతో ఆశలతో మళ్లీ పునర్జన్మిస్తారు. కొందరు సాయిలో ఐక్యమవ్వకుండా మళ్లీ ఇంకొక జన్మ పొంది సుఖసంతోషాలు అనుభవిద్దాం అనుకుంటారు కానీ మరలా జన్మించిన కూడా అదే తినడం అదే జీవించడం నిద్రపోవడం అందుకే 84 లక్షల జీవరాసులలో మానవుడిది ఉత్తమమైన అవకాశాలు గడపగల జీవితమని, శ్రేష్టమైన జీవితం అని మన పూర్వీకులు తెలిపారు. ఎందుకంటే మానవుడికి ఆలోచించే శక్తి కలదు

“లక్షాధికారైన లవణమన్నమే కాని

మెరుగు బంగారంబు మింగబోడు”

నువ్వు ఎంత సంపాదించినా తినేది ఆ అన్నమే కొంచెం ఆలోచించి వైరాగ్యభావాలతో సాయిలు ఐక్యమాపడానికి ప్రయత్నించాలి మరణం గురించి బాధపడవలసిన అవసరం లేదు “మృత్యుర్మా అమృతంగమయ” అన్నారు అంటే మృత్యువు అమృతంతో సమానం. ఆ స్థితికి ప్రతి సాధకుడు చేరుకోవాలి . మోక్షమార్గంలో వెళ్లాలంటే సాధకుడు పైన తెలిపిన విషయాలను చక్కగా పాటించగలిగితే ముఖ్యం ప్రాప్తిస్తుంది. చిన్నపిల్లలు యువతరం చిన్నప్పటి నుంచి వీటిని విని ఆచరించడం మొదలుపెడితే ఈ జన్మలోనే మోక్షాన్ని పొందగలరు

గురువు యొక్క అవసరం:

ఏ కాలంలోనైనా బాబా వారు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు అందరూ గురు వద్దనే విద్యను అర్జించారు. బాబా వారు కూడా తన గురుదేవుని మీద సంపూర్ణలయాన్ని సర్వాస్వశరణాగతిని పెంచుకోవడం వలన తానంతట తానుగానే అనేక విద్యలను నేర్చుకోగలిగారు, బాబా వారు తన గురువైన వెంకుస గురువుగారు చెప్పింది చెప్పినట్లు చేయడం వలన ఆయన దేవుడయ్యారు.

గురుకృప లేక జ్ఞానము రాదు ఎవరికి? ఎప్పటికీ కూడా. గురువు తలుచుకుంటే పులిపిల్లి అవుతుంది తన దుష్ట స్వభావాన్ని వదిలిపెట్టి అలాగే పిల్లి కూడా పులి వలె గంభీరంగా అవును గురు కృప తోడుంటే సాంబశివుడు షిరిడి సాయి కృప వలన ఇప్పుడు ఇట్లా నిలిచి ఉండను

(22)
.

గురువును తల్లిగా తండ్రిగా స్నేహితుడిగా బంధువుగా భావించవలెను ఇష్టమైన భగవంతుని రూపమును కూడా గురువుగా భావించవలెను గురువు తలుచుకుంటే సంసారబంధమోహమోలను కూడా నిర్మూలన చేయగల సమర్థత గల వారే గురువు

(23)
.

గురువుకు ఉండవలసిన లక్షణములు

(24)
,

1. ముందుగా తాను ప్రపంచకబంధాలను విముక్తి పొంది ఉండవలెను.
2. ఆత్మను తెలుసుకోవాలని కోరిక కలిగి ఉండాలి.
3. శాంతముగా ఉండాలి
4. సమదృష్టి కలిగి ఉండాలి

5. ఇది నాది ఇదంతా నేను చేస్తున్నాను అనే
భావన లేకుండా ఉండాలి
6. ఆపేక్ష లేకుండా ఉండాలి.
7. శారీరకంగా, మానసికంగా పరిశుద్ధత కలిగి
ఉండాలి.
8. సుఖ దుఃఖాలకు లోబడకుండా ఉండుట
9. శిష్యులకు బోధించగల సమర్థత
10. శిష్యుని తరింప చేయవలెనను దయాగుణము కలిగి ఉండుట.
11. యదార్ధ జ్ఞానము
12. ధన సంబంధములలోను స్త్రీల సంబంధములలోను
విషయం లోలత్వము ఉండకూడదు.
13. శిష్యులు తొందరపడి పొరపాట్లు చేయుచున్నాను, శిష్యులను వదలకుండా వీలైనంత మంచి దారిని చూపించు చుండవలెను.

అసే బహుత శాహణ పరినజ్య గురూచి కృపా దీని అర్థం లేక ఎంత తెలివిగలవాడైనా జీవిత గమనం సాధించలేడు అనేక రకాల అనేక విధాలుగా గురు కృపను పొందే ప్రయత్నం నిరంతరం చెయ్యాలి. నిజంగా అలా సర్వకాల సర్వావస్థలంలోను గురువును మరువని వారికి గురు కృప కూడా నిరంతరం కాపాడుతుంది

(25)
.

పూర్వకాలంలో గురువు తన శిష్యుని ఎన్నుకోవడంలో తల్లి తండ్రి తరఫున ఏడు తరాలు విచారించి రక్షించిన తరువాత బాలుడికి 12 సంవత్సరాలు దాటిన తర్వాత శిష్యుని కింద ఎన్నుకునేవారుట ఆ తర్వాత గురువు శిష్యుడికి అన్ని విద్యలు నేర్పిస్తూ ఉండేవారు

(26).

మనిషి తన జీవితంలో చిన్నతనము నుండే ఉత్తములైన గురువును ఆశ్రయించి జ్ఞానార్జన చేయాలి. ఈ మార్గంలో కనీసం 12 సంవత్సరంలో పాటు శిష్యునిగా తన గురువు వద్ద నుండి సమస్త విధులు నిలవలెను

గురువు శిష్యులు మంచి గుణాలను పొగడ కూడదు ఇంకా వాటిలో మిగిలి ఉన్న చెడ్డ గుణాలు నెత్తి చూపి సరి చేయాలి. ఇది షిరిడి సాయి లాంటి సద్గురువుల బాధ్యత

ఆధ్యాత్మిక మానేది గురువు కోసమో లేక భగవంతుని కోసమో కాదు మనిషి తన అభివృద్ధి సాధించుకొనుటకు మాత్రమే.

“పరోపకారం పుణ్యాయ పాపాయ పరపీడనం” అంటే ఇతరులకు ఉపకారం చేయడం పుణ్యం ఇతరులను పీడించడం అంటే మాటల ద్వారా కూడా పాపమే వస్తుంది

పరోపకారానికే తీయని పండ్లను చెట్లు ఇస్తాయి పరోపకారానికి పాలు ఇచ్చుచుండును గోవు నదులు ప్రవహించును పువ్వులు సువాసనను వెదజల్లును పరోపకారానికే గురువు గారు, బాబా వారు ఇప్పుడు ఉన్నారు

(27)
.

మనకు అవకాశం వచ్చినా ఎవరిని మోసం చేయకుండా మన తెలివితేటలను పరోపకారానికి ఉపయోగిస్తే మన జీవితమే సుఖంగా ఉంటుంది దాని వలన ఈపర సుఖాలు లభిస్తాయి

(28)
.

పరోపకారాది పుణ్యకార్యాలు, పుణ్యబలం ఉంటేనే సత్యధర్మజ్ఞానాలు సహజంగా మనిషిని ఆశ్రయిస్తాయి

మనిషి పుట్టినప్పుడు ఏమి తీసుకురాలేదు మరణించినప్పుడు తనతో ఏమి తీసుకుపోడు కానీ జీవితాంతం డబ్బు కోసం కష్టపడుతూ ఉంటాడు ఆ డబ్బుతో కుటుంబం బాధ్యతలను నిర్వహించడం ముఖ్యము కానీ మితిమీరిన డబ్బును సంపాదించి కాలాన్ని దుర్వినియోగపరుచుకోవడం మంచిది కాదు. ఆ డబ్బు మనతో మరుజన్మకు రాదు మనతో ఏమైనా వస్తాయి అంటే మరుజన్మకు మనం చేసుకున్న పుణ్య పాపకర్మలు మాత్రమే కాబట్టి మనం సంపాదించిన డబ్బునుఆస్తులను తగినంత పరోపకారమునకు ఉపయోగించి పుణ్యంగా మార్చుకుంటే అదే మన వెంట వస్తుంది ఆస్తులు కాదు

(29)
.

పరోపకారాన్ని పరహిత జీవితాన్ని మించిన సత్కర్మలు యజ్ఞ యాగాలు ఉండని ఉండవు నీ స్వార్థ జీవనమే అమృతము స్వార్థజీవనం హద్దులు దాటితే విష సమానమే కుటుంబము వారసులు భవిష్యత్తులో పుట్టే వారిపై కూడా ఈనాటి మితిమీరిన స్వాతకర్మలు దుష్కర్మలు ఫలితాలను చూపిస్తాయి
(30)
.

గురువుగారి రచనలు సత్సంగాలు, సాయిసేవక దీక్షలు, వేదా క్లాసులు మరియు ఇతర కార్యక్రమాల వలన యువతరంలో కలిగిన అనుభవాలను మార్పులను తెలుసుకుందాము.

సాయి సేవక్ - 1

పూజ్య గురుదేవులు శ్రీశ్రీశ్రీ అమ్ముల సాంబశివరావు గారి పాదపద్మములకు నా అనంత కోటి నమస్కారములు.

గురుదేవుల మార్గం ఒక సత్య మార్గం. నేను ఆ మార్గంలో నడవటం వల్ల ఎంతో ఉపయోగం పొందాను. మారిన తరువాత, గురువుగారి సత్సంగాల వల్ల మనం జీవితంలో ఎలా ఉండాలో, ఎలా నడుచుకోవాలో స్పష్టంగా అర్థమైంది.

మన జీవితం ఒక ముళ్ల బాట అయితే, గురుదేవులు చూపించే దారి పూల బాట. ఇలాంటి గురుదేవుని మా తల్లితండ్రులు మాకు పరిచయం చేశారు. వారు ఎప్పుడూ మమ్మల్ని సత్సంగాలకు తీసుకెళ్ళేవారు. వారి వల్లనే మాకు గురువుగారు పరిచయం అయ్యారు. అలాగే మంచి జీవితం పొందాలంటే ఎలా ఉండాలో తెలిసింది. నన్ను మంచి గురుదేవుని దగ్గరకు చేర్చిన నా తల్లిదండ్రులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

గురుదేవుని సత్సంగాల వల్ల సత్యమార్గంలో నడవాలనే స్పష్టత వచ్చింది. ఆయన ఆధ్యాత్మిక క్లాసుల ద్వారా కూడా ఎంతో నేర్చుకున్నాను. మారిన తరువాత, చెడ్డ పనులు చేయాలన్నా, ఏదైనా తప్పు చేయాలన్నా భయం కలుగుతుంది. ఎందుకంటే గురుదేవులు చెప్పారు — మనం చేసే ప్రతి పని ఫలితం మనకే తిరిగి వస్తుంది. గోడకి బాలు విసిరితే అది మళ్లీ వెనక్కి వచ్చినట్లు కర్మఫలం మనల్ని విడిచిపెట్టదు.

ఈ మార్గంలోకి వచ్చాక నాకు తెలిసిన విషయం: ఎలాంటి తప్పులు చేయకుండ, ఇతరులతో మంచిగా ఎలా ఉండాలో, గౌరవంగా ఎలా నడుచుకోవాలో స్పష్టంగా అర్థమైంది. గతంలో ఆధ్యాత్మిక జీవితం అంటే ఏమీ తెలియదు. ఇప్పుడు కొంత అవగాహన కలిగింది.

గురుదేవుని మార్గం క్రమశిక్షణ, ప్రేమ మార్గం. మారిన తరువాత ప్రేమ మార్గాన్ని మెరుగుగా అర్థం చేసుకున్నాను. ఆయన వ్రాసిన ప్రతి పుస్తకంలో, చెప్పిన ప్రతి సత్సంగంలో — తల్లిదండ్రులను ప్రేమగా చూడాలి, వారి మాట వినాలి, పెద్దవారిని గౌరవించాలి అని సూచించారు.

సాయిసేవక్గా మారక ముందు ఎలా జీవించాలో స్పష్టత లేదు. కానీ ఇప్పుడు అందరితో మంచిగా ఉండటం, పెద్దవారిని గౌరవించడం, అపదలో ఉన్న వారికి సహాయం చేయడం వంటి విలువలను నేర్చుకున్నాను. మనకు మేలు చేసిన వారిని మరువకుండా, వారికి పదిరెట్లు సహాయం చేయాలనే భావన కలిగింది.

ఇప్పుడు నేను కచ్చితమైన, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని జీవించాలని అనుకున్నాను. ఆ దారిలో నాకు తోడుగా బాబా, గురుదేవులు ఉన్నారు అన్న నమ్మకం కలిగింది. ఈర్ష్య, స్వార్థం, ద్వేషం వంటి భావాలను వదిలేసి, ప్రేమానురాగం మరియు సహాయభావన పెంపొందించుకున్నాను.

ప్రతి విషయం మనం చూడడం అనేదానిపైనే ఆధారపడి ఉంటుంది. ఎవరు మనకు హాని చేసినా, దానిని మంచి

కోణంలో తీసుకుంటే గొడవపడే అవసరం ఉండదు. తర్వాత వారు మనను చూసి మారతారు. మనకు చెడు చేసిన వారికీ సహాయం చేయగలగడం — అదే నిజమైన ప్రేమతత్వం.

బాబా, గురుదేవులు ఎప్పుడూ మన వెంటే ఉంటారు. కాబట్టి సాధ్యమైనంత మంచిని చేస్తూ అందరితో చక్కగా మంచిగా కలిసి ఉండాలని నేను సాయి సేవక్ తీసుకున్నాక నేర్చుకున్నాను.

సాయి సేవక్ – 2

గురువుగారు ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు క్లాసులో పిల్లలు తల్లిదండ్రుల మీద ఎన్నోసార్లు మలమూత్రములు వెళ్ళిన వాళ్ళు ప్రేమతో చూశారు కానీ వాళ్ళు మనల్ని ఆ మూలమూత్రాలతోటి వదిలేయలేదు అలా వదిలేస్తే మనం ఏమిపోయేవాళ్ళాం. కాబట్టి మనం పెద్దయ్యాక తల్లిదండ్రులు బాగా చూసుకోవాలి అలాగే వారిని విసుక్కోకుండా అవసరమైనవి అన్నీ ఇవ్వాలి అని క్లాసులలో చెప్పారు నేను ఆ పాయింట్ విన్నప్పుడు నిజమే అని అనుకుని నా తల్లితండ్రులను జాగ్రత్తగా ప్రేమగా చూసుకోవాలి అని తెలుసుకున్నాను అలాగే క్లాసులలో మనకి మన జీవితంలో నాలుగు దశల గురించి చెబుతారు నిజంగానే మనం అవి తెలుసుకుని ఆచరించాలి అనిపించింది అందులో ముఖ్యంగా ఏమిటంటే 15 నుండి 25 సంవత్సరాల వరకు 10 సంవత్సరాలు మనం చాలా కష్టపడి అన్ని విధాల

మనం బాబా భక్తులం కాబట్టి బాబా మనల్ని సరిదిద్దుతారు.

గురూజీ సత్సంగంలో నేను తెలుసుకున్న ముఖ్య విషయాలు

1.అప్పు చేయకూడదు

2.తప్పు చేయకూడదు

3.నీతిగా ఉండాలి అబద్ధాలు చెప్తే దోషం వస్తుంది అని

గురువుగారు చెప్పారు మనం చేసే పనులు నిక్కచ్చిగా చేయాలి. పూర్వకాలంలో వేదాలు కొంతమందికే నేర్పేవారు కానీ ఇప్పుడు గురువుగారు మనందరికీ వేదా క్లాసులు పెడుతున్నారు వేధం చదవడం వల్ల మనలో ఉన్న చెడు గుణాలు తొలగిపోయి మనం మంచి నేర్చుకుంటాము అలాగే ఆరోగ్యం కూడా లభిస్తుంది మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి వేదంలో సమాధానం దొరుకుతుంది అని నేను గురువుగారు వేద క్లాసులో తెలుసుకున్నాను.

సాయి సేవక్ – 3

పూజ్య గురుదేవులు శ్రీశ్రీశ్రీ అమ్మలు సాంబశివరావు గారి పాదపద్మములకు నమస్కారములు. చిన్నప్పటినుంచి మా అమ్మానాన్న బాబా వారి గుడికి తీసుకువెళ్లడం గురువుగారీ సత్సంగాలకు తీసుకువెళ్లడం, వార్షికోత్సవాలకు వాలంటీర్ గా తీసుకుని వెళ్లడం జరిగింది అలా గురువుగారీనీ

అలాగే మనం కూడా వారిని అలాగే చూడాలి అని . మంచిగా జీవిస్తూ నలుగురికి మంచి చేయటం ఆ నలుగురి ఆనందం లో మన ఆనందం వుంటుంది అని గురుదేవుని చూసి నేర్చుకున్నాను.ఎదుటి వారి మనసు నొప్పించకుండా మాట్లాడాలి అని నేర్చుకున్నాను.

References

1.గురు బోధ పుస్తకములో 79 పేజీ లో 448 పాయింట్ 2.సాధన మార్గాలు 6 పుస్తకంలో 17 వ పేజీ 3.మేలుకొలుపు పుస్తకములో 103 పేజీ 4.మేలుకొలుపు పుస్తకములో 104 పేజీ
5.గురువాణి పుస్తకములో 67 పేజీ 214 పాయింట్ 6.షిరిడి సాయి తత్వబోదామృతము 4 వ భాగంలో 7476 పాయింట్
7.సాధనా మార్గాలు 17 పుస్తకములో 8 వ భాగము 194 పేజీ
8.సాధనా మార్గాలు 16 పుస్తకములో 11 వ భాగము 17 పేజీ
9.సాధనా మార్గాలు 17 పుస్తకములో 3 వ భాగము 54 పేజీ point -12
10. షిరిడి సాయి తత్వబోదామృతము 3 వ భాగంలో 5028 పాయింట్
11. సాధన మార్గాలు 16 లోను 12 వ భాగం 82 పేజీ
12. సాధన మార్గాలు 5 లో 36 పేజీ, 86 పాయింట్
13. సాధన మార్గాలు 16 లోను 12 వ భాగం 51 పేజీ
14. సాధన మార్గాలు 17 లోను 8 వ భాగం 72 పేజీ 10 పాయింట్

15. సాధన మార్గాలు 6 లో 25 పేజీ,
16. షిరిడి సాయి తత్వబోదామృతము 3 వ భాగంలో 5275-1 పాయింట్
17. సాధన మార్గాలు 6 లో 144 పేజీ
18. షిరిడి సాయి తత్వబోదామృతము 1 వ భాగంలో 746 పాయింట్
19. సాధన మార్గాలు 5 లో 38 పేజీ 109 పాయింట్
20. పుణ్యబలం 99 పేజ్.
21. గురువాణి పుస్తకంలోని 163 వ పాయింట్
22. షిరిడి సాయి తత్వబోదామృతము 4 వ భాగంలో 7157 పాయింట్
23. షిరిడి సాయి తత్వబోదామృతము 4 వ భాగంలో 7153 పాయింట్
24. గురు బోధ 91. పాయింట్
25. సాధన మార్గాలు 6 లో 25 పేజీ
26. షిరిడి సాయి తత్వబోదామృతము 4 వ భాగంలో 7920 పాయింట్
27. షిరిడి సాయి తత్వబోదామృతము 3 వ భాగంలో 6149 పాయింట్
28. షిరిడి సాయి తత్వబోదామృతము 3 వ భాగంలో 6551 పాయింట్
29. షిరిడి సాయి తత్వబోదామృతము 3 వ భాగంలో 6748 పాయింట్
30. సాధన మార్గాలు 16 లోను 11 వ భాగం 89 పేజీ